నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 28 జనవరి 2026

## జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా సిఎన్ రెడ్డి



**జమ్మికుంట, ఫిబ్రవరి 5 (నినాదం):**
జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా కాంగ్రెస్ పార్టీ నుండి సీ ఎన్ రెడ్డి నియమిస్తూ ఎఐసిసి సెక్రెటరీ మీనాక్షి నటరాజన్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్పొరేషన్ మున్సిపాలిటీ ఎన్నికలకు గాను కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలకు కార్పొరేషన్లకు ఇన్చార్జిలను నియమిస్తూ ఎఐసిసి సెక్రెటరీ మీనాక్షి నటరాజన్ ఉత్తర్వులు జారీ చేశారు. జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ సి ఎన్ రెడ్డి జమ్మికుంట మున్సిపాలిటీ కి కాంగ్రెస్ పార్టీ తరఫున ఇన్చార్జిగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. తక్షణమే బాధ్యతలు తీసుకొని కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని అధిష్టానం ఆదేశాలు జారీచేసింది. కాగా సీఎన్ రెడ్డి స్వస్థలం వీణవంక మండలం బొంతుపల్లి కావడం విశేషం.

## విద్యా రంగానికి కేంద్ర బడ్జెట్ అందని ద్రాక్ష, విద్యను కార్పొరేటీకరణ చేయడానికే కేంద్ర ప్రభుత్వ యత్నాలు

### -ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మార్త నాగరాజు విమర్శ.



**నల్లబెల్లి, ఫిబ్రవరి 5 (నినాదం):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కేంద్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా పక్కన పెట్టిందని ఏఐఎఫ్‌డీఎస్ (అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య) రాష్ట్ర కమిటీ సభ్యుడు మార్త నాగరాజు తీవ్రంగా విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో ఏఐఎఫ్‌డీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన 202627 కేంద్ర బడ్జెట్ విద్యారంగానికి తీవ్ర నిరాశను మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం కేంద్ర బడ్జెట్‌లో విద్యకు కేవలం రూ.1,39,289 కోట్లు మాత్రమే, అంటే 2.6 శాతం మాత్రమే కేటాయించడం సిగ్గుచేటు అని అన్నారు. జిడిపిలో కనీసం 6 శాతం విద్యపై ఖర్చు చేయాలన్న లక్ష్యానికి ఈ బడ్జెట్ చాలా దూరంలో ఉందని విమర్శించారు.గ్రామీణ ప్రాంతాలు, పేద కుటుంబాలు, మధ్యతరగతి విద్యార్థులకు విద్య అందుబాటులో లేకుండా చేసి, విద్యను పూర్తిగా కార్పొరేటీకరణ చేయడమే ఈ బడ్జెట్ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోందని ఆరోపించారు. ఈ విధానాలతో విద్య పేద ప్రజలకు అందని ద్రాక్షగా మారుతుందని అన్నారు.ఒకవైపు పాఠశాలల మూసివేత, ఉపాధ్యాయుల కొరత, మౌలిక సదుపాయాల లేమి తీవ్రంగా ఉన్నప్పటికీ, వాటిని పరిష్కరించే ఉద్దేశం బీజేపీ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. ప్రభుత్వ యూనివర్సిటీల పరిస్థితి దారుణంగా మారిందని, కనీస సౌకర్యాలు కూడా లభించడం లేదని అన్నారు. నిరుద్యోగ సమస్య దేశవ్యాప్తంగా తీవ్రమవుతున్నప్పటికీ, దానికి పరిష్కారం చూపే విధంగా ఈ బడ్జెట్‌లో ఎలాంటి ప్రణాళికలు లేవని పేర్కొన్నారు.నూతన జాతీయ విద్యా విధానం2020 ( ఎన్ ఈ పి)ను అమలు చేస్తామని చెప్పే కేంద్ర ప్రభుత్వం, దానికి అవసరమైన ఆర్థిక వనరులు కేటాయించకపోవడం ద్వంద్వ వైఖరిని చూపుతోందని అన్నారు. ఈ బడ్జెట్ మొత్తం విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ చేయడంలో భాగంగానే కుట్రలు పన్నుతున్నట్లు ఉందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.తక్షణమే విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఏఐఎఫ్‌డీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ గర్ల్స్ కన్వీనర్ గణిపాక బిందు, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, సాగర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ వేడుకకు హాజరైన సర్పంచ్ బోయిన వేణు..



**పాలేరు ఫిబ్రవరి 05( నినాదం):**
పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో బోయిన హుస్సేన్-లక్ష్మి దంపతుల కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ వేడుకకు రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు హాజరై చిన్నారులు వైష్ణవి,దనేష్,అభినేష్ లను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్.సూరేపల్లి ప్రేమ్ కుమార్.మరియు గ్రామ పెద్దలు నంబూరి రామారావు బైరు లక్ష్మీనారాయణ బోయిన రేణుకా రావు నంబూరి నరేందర్ కోసూరు సత్యం బోయినబ్రహ్మం పందిటి నరసింహారావు తీగ రామయ్య బల్లి వీరయ్య బోయిన రమేష్ మాతింగి వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు శ్రీసిటీ ఉద్యోగుల మృతి

**సూళ్లూరుపేట,ఫిబ్రవరి5(నినాదం):**
సూళ్లూరుపేట హోలిక్రాస్ సర్కిల్ వద్ద జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరూ శ్రీసిటీ ఉద్యోగులు దుర్మరణం చెందారు. పోలీసుల కథనం మేరకు శ్రీసిటీ ప్రైమరీ ఎలక్ట్రికల్ పరిశ్రమలో పనిచేసే తమిళనాడుకు చెందిన రాజశేఖర్ (33), సూళ్లూరుపేట గాంధ్లవీధికి చెందిన గోపిశెట్టి శ్రావణి (31) విధి నిర్వహణ ముగించుకుని మోటారు సైకిల్‌పై వస్తుండగా హోలిక్రాస్ సర్కిల్ వద్ద జాతీయ రహదారిపై సూళ్లూరుపేటకు వచ్చేందుకు తిరుగుతుండగా అదేవైపు వస్తున్న కంటైనర్ లారీ వెనుక నుంచి ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో వివాహిత శ్రావణి అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్ర గాయాలపాలై ప్రాణపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న రాజశేఖర్‌ను హైవే మొబైల్ వాహనం ద్వారా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. తమిళనాడు ఆరణి ధర్మారంకు చెందిన రాజశేఖర్ సూళ్లూరుపేటలోనే అద్దె ఇంట్లో ఉంటూ రోజూ శ్రీసిటీకి వెళ్లేవాడు. సూళ్లూరుపేటకు చెందిన శ్రావణి కూడా అదే పరిశ్రమలో పనిచేస్తుంది. మంగళవారం నైట్ షిఫ్ట్ కావడంతో డ్యూటీకి వెళ్లింది.డ్యూటీ ముగించుకుని రాజశేఖర్‌తో కలిసి మోటారు సైకిల్‌పై వస్తుండగా జరిగిన ప్రమాదంలో ఇద్దరూ ప్రాణాలు కోల్పోయారు. మరో 3 నిమిషాల్లో ఇంటికి చేరుకుంటారనగా ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. శ్రావణికి భర్త, ఇద్దరూ ఆడ పిల్లలు ఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్

**మరిపెడ మున్సిపాలిటీ పీఠం దక్కించుకోనున్న బీఆర్ఎస్**
**మాజీ మంత్రి రెడ్యానాయక్**

**రైతు భరోసా లేక ఆగమవుతున్న రైతులు**

**బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి**





**డోర్నకల్/మరిపెడ ఫిబ్రవరి 05(నినాదం)**
మరిపెడ మున్సిపాలిటీ సాధారణ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో దూసుకుపోతుంది. బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలన కాలంలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లందని మాజీ మంత్రి డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని 5 వార్డ్ అభ్యర్థి బోడ భాస్కర్ నాయక్ వాడ,వాడ తిరుగుతూ ఓటర్ మహాశయులను ఓట్లను అభ్యర్థించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలే మరిపెడ మున్సిపాలిటీ నిలిచాయని, ఇండోర్ స్టేడియం,ఆడిటోరియం నిర్మించి క్రీడాకారుల కు ప్రత్యేక గుర్తింపుని తెచ్చారు.డోర్నకల్ నియోజకవర్గాన్ని రోడ్లమాయంగా మార్చారు..మరిపెడ మున్సిపాలిటీలో సెంట్రల్ లైటింగ్,పట్టణ ప్రకృతి వనాలు,సీసీ రోడ్లు,సైడ్ డ్రైనేజ్ కాలువలు ఏర్పాటు చేశారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాతనే రైతులకు 24 గంటల ఉచిత కరెంటు,సాగునీరు,తాగునీరు, రైతుబంధు,రైతు బీమా అందజేసి ఆదుకున్న మహా నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ అన్నారు.7 వ వార్డ్ లో బీఆర్ఎస్ అభ్యర్థి గుగులోత్ శోభరాణి గెలుపుకై బీఆర్ఎస్ నాయకులు ప్రతి ఇంటింటి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు.వారి వెంట ఏడవ వార్డు ఓటర్లు అందరు ఏకమై దండుగా కదిలి గెలుపుకై ఓట్లను అభ్యర్థించారు.7 వ వార్డ్ ఎన్నికల ఇన్చార్జిగా ఏడో వార్డు ఎన్నికల ఇన్చార్జిగా బీఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి శారద రవీందర్ నాయక్ వ్యవహరిస్తున్నారు. ఏడో వార్డులో బీఆర్ఎస్ జండా ఎగర వేస్తున్నామనే తీయమని వ్యక్తం చేశారు.10 వార్డ్ అభ్యర్థి బాధవత్ బేబీ రవి నాయక్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కండువా కప్పి 50 మంది యువకులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులమై పార్టీలో చేరామంటూ తెలిపారు.పదో వార్డులో ఓటర్లంతా బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు.. 15 వ వార్డ్ అభ్యర్థి జాటోత్ బాలాజీ నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు.15 వ వార్డ్ జనసంద్రం చూస్తుంటే ఇప్పుడే భారీ మెజార్టీతో గెలిచినట్టు అనిపిస్తుంది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల హామీతో అధికారంలోకి వచ్చింది తప్ప,ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. గ్యారెంటీ కార్డులతో ప్రజలకు మాయమాటలు చెప్పి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా కాంగ్రెస్ పార్టీ విఫ్లమైందన్నారు.రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాయమాటల పేరుతో పబ్బం గడుపుతున్నారే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజలకు ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్ ప్రభుత్వానికే ఉందన్నారు.యూరియా లేక గోసపడుతున్న రైతులను పట్టించుకున్న పాపాన లేదన్నారు. ఇప్పటికైనా ఓట్లతో బుద్ధి చెప్పి సరైన నాయకులైన బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.12 వ వార్డ్ బయ్య బిక్షం, 13 వ వార్డ్ గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి,వారి వెంట మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్ రావు,పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు గడ్డం వేంకన్నా నాయక్,హరి నాయక్, మాజీ కౌన్సిలర్ పాంగోత్ వెంకన్న,డీజే చరణ్, సక్రం,బాలాజీ, వీరన్న,మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు మాలి ప్రతాప్ సింగ్,మాలి రామ్ సింగ్,మాలి బాలాజీ, చరణ్ సింగ్,గుగులోత్ రెడ్డి, వాసు, బాలాజీ, నాగేశ్వరరావు మునవర్, రాంపేల్లి అబ్బయ్య, లతీఫ్,మాజీ కౌన్సిలర్ హత్తిరాశీ నాయక్, పరశురాములు,వార్డ్ నాయకులు,మహిళలు ఇంకా తదితరులు పాల్గొన్నారు...



## బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రచార రథం ప్రారంభం

### అవగాహనతోనే బాల్యవివాహాలకు చెక్ ఎంపీడీవో ముత్యాలరావు




**అశ్వాపురం, ఫిబ్రవరి 5 (నినాదం):**
యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల మీద అవగాహన కోసం ప్రచార రథాన్ని గురువారం అశ్వాపురం ఎంపీడీవో ముత్యాలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాల మీద అందరికీ అవగాహన ఉండాలని, అలాగే బాల్యవివాహాలు చేసుకోవడం వలన ఆడపిల్లలకి ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయి అలాగే చట్టాలు ఏం చెబుతున్నాయి అనే విషయాల గురించి తెలిపారు. చైల్డ్ మ్యారేజ్ ని ఎంకరేజ్ చేసిన వారికి దానికి సహకరించిన వారికి అందరికీ కూడా ఒకే రకమైన చట్టం అమలవుతుందని దీనికి లక్ష రూపాయల వరకు జరిమానా రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని చట్టాలు కఠినంగా ఉన్నాయి కనుక దీని మీద అవగాహన కల్పించడం కోసం ఎయిడ్ సంస్థ సహకారంతో ఈ ప్రచార రథాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చిన్న వయసులో పిల్లలకు పెళ్లిళ్లు చేయడం వలన హార్మోన్స్ డెవలప్ కాకపోవడం వలన పుట్టే పిల్లలు అంగవైకల్యంతో పుడతారని, వారికి రక్తహీనత లోపాలు వస్తాయని మరియు శరీర సంబంధమైన వ్యాధులు త్వరగా సంక్రమించే అవకాశం ఉంది కనుక ఆడపిల్లలకి త్వరగా పెళ్లిళ్లు చేయొద్దని తెలిపారు. 18 సంవత్సరాలలోపు ఆడపిల్లకి 21 సంవత్సరంలోపు మగ వ్యక్తికి పెళ్లిళ్లు చేయడం నేరమని చట్టపరిధిలోకి వస్తారని అలాగే ఆడపిల్లలకి భవిష్యత్తు పరంగా అభివృద్ధి చెందడం ఉండదని చదువులకు దూరం అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుడిసి పద్మావతి, పంచాయతీ కార్యదర్శి నరేందర్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబలైజర్స జ్యోతి ,మౌనిక, తదితరులు పాల్గొనడం జరిగింది.

## రేవంత్ రైతుబంధు డ్రామా : బీఆర్ఎస్ విమర్శ



**అశ్వాపురం, ఫిబ్రవరి 5 ( నినాదం):**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని అశ్వాపురం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ విమర్శించారు. గురువారం అశ్వాపురంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల తర్వాత రైతుబంధు ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపించారు.శాటిలైట్ సర్వే, నిధుల లేమి అంటూ రైతుబంధు చెల్లింపులను ప్రభుత్వం వాయిదా వేస్తోందని, డిసెంబర్, సంక్రాంతి, మార్చి అంటూ తేదీలు మారుస్తూ రైతులను అయోమయంలోకి నెడుతోందన్నారు. రెండేళ్లలో నాలుగు దఫాల రైతుబంధు ఎగ్గొట్టడంతో పాటు రూ.500 బోనస్ కూడా ఇప్పటివరకు రబీ, ఖరీఫ్ పంటలకు ఇవ్వలేదని తెలిపారు.ఎన్నికల సమయంలో మాత్రమే రైతుబంధు ఇచ్చి, తర్వాత పథకాన్ని మొక్కుబడిగా మార్చారని విమర్శించారు. రైతుబంధు అమలు చేయకపోతే, అలాగే ఆరు గ్యారంటీ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## సమ్మక్కసారలమ్మ తిరుగువారానికి విశేష ఘనత

### నల్లబెల్లి ఎస్సై గోవర్ధన్‌కు (బంగారం ) ప్రసాదం అందజేసిన మద్ది మేడారం ఆలయ ప్రధాన పూజారి



నల్లబెల్లి, ఫిబ్రవరి 5 (నినాదం):
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నాగరాజుపల్లి శివారు మద్ది మేడారం ఆలయంలోసమ్మక్కసారలమ్మ తిరుగువారం సందర్భంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి దురిశెట్టి నాగరాజు సమ్మక్కసారలమ్మ ఆశీస్సులుగా ,సారలమ్మ ప్రసాదం (బంగారం)ను నల్లబెల్లి ఎస్సై గోవర్ధన్ విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి అందజేశారు. తిరుగువారం సందర్భంగా ఉదయం నుంచే ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సమ్మక్కసారలమ్మలకు అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, హోమాలు, నైవేద్యాలతో పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు మొక్కులు చెల్లించడంతో పాటు తమ కుటుంబాల సుఖసంతోషాలు, ఆరోగ్య సంపదల కోసం అమ్మవార్లను వేడుకున్నారు.ఈ సందర్భంగా ప్రధాన పూజారి దురిశెట్టి నాగరాజు మాట్లాడుతూ, సమ్మక్కసారలమ్మ తిరుగువారం భక్తులకు అత్యంత పవిత్రమైనదని తెలిపారు. అమ్మవార్ల ప్రసాదంగా బంగారం అందజేయడం ద్వారా ఆయురారోగ్యాలు, శాంతి సమృద్ధి కలగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఆలయానికి వచ్చే భక్తుల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పోలీసు సిబ్బందికి ఈ ప్రసాదం అందజేయడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా నల్లబెల్లి ఎస్సై గోవర్ధన్ మాట్లాడుతూ, అమ్మవార్ల ఆశీస్సులతో విధులు నిర్వహించే అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీనగర్ విమెన్స్ హాస్టల్‌లో అగ్నిప్రమాదం

### -సకాలంలో మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది

#### -ఉదయం అంతా బయటకు వెళ్లడంతో తప్పిన ప్రాణాపాయం

**హైదరాబాద్,ఫిబ్రవరి 5(నినాదం):** ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో గల ఓ ఉమెన్స్ హాస్టల్లో గురువారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై స్థానికులు అగ్నిమాపక అధికారులు, పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అదృష్టవశాత్తూ ప్రమాద సమయంలో ఆ వసతి గృహంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్‌లోని సుధామ పీజీ అకామడేషన్ ఫర్ ఉమెన్స్ హాస్టల్లో అగ్నిప్రమాదం జరిగింది. హాస్టల్‌లో ఉన్న యువతులంతా.. విధులు, కాలేజీలకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఒకవేళ రాత్రి సమయంలో లేదా విద్యార్థులున్న సమయంలో ఈ ఘటన జరిగి ఉంటే పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ అగ్నిప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల సంభవించి ఉండవచ్చని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు. మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న మూడు ఫైర్ ఇంజిన్లు.. మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాయి. అగ్నిమాపక సిబ్బందితో పాటు హైడ్రా బృందాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొని మంటలు పక్క భవనాలకు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకున్నాయి. నగరంలోని పీజీ హాస్టళ్లలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండటానికి పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచనలు చేశారు. పాత పీజీ హాస్టళ్లలో ఎలక్ట్రికల్ వైరింగ్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయించాలని అన్నారు. ప్రతి అంతస్తులో ÷ర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచాలని కోరారు. షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు ఎలా స్పందించాలో హాస్టల్ విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ముషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆస్తి నష్టం ఎంత జరిగిందనే దానిపై అధికారులు అంచనా వేస్తున్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తేనే అభివృద్ధి సాధ్యం: పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, ఫిబ్రవరి 5 (నినాదం):**
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పొత్తుపెట్టుకుని బీజేపీ తెలంగాణపై విషం చిమ్మడాన్ని ప్రజలెవ్వరూ సహించరని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణను వ్యతిరేకించే విధానాలకు బీజేపీ పాల్పడుతుందని విమర్శించారు. ఒక వైపు తెలంగాణకు నిధులు ఇవ్వకుండా మోసం చేస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని కోరారు. మరోవైపు తెలంగాణ కండ్లు పడి ఆంధ్రా కొబ్బరి చెట్లు ఎండిపోయాయన్న పవన్ కళ్యాణ్ తెలంగాణలో ప్రచారం చేస్తామంటే ఎవరూ చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలను అవమానపరిచే విధంగా, వివక్షపూరితంగా మాట్లాడే వ్యక్తులతో పొత్తులు పెట్టుకుని వస్తున్న బీజేపీ ఆలోచనను తెలంగాణ మేధావులు,ప్రజలు ఆలోచించాలని కోరారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. అలాగే గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసింది సున్నా అని అన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం
6 ఫిబ్రవరి
2026


# కార్మికుల పోరాటానికి విజయం

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జోక్యంతో సమస్య పరిష్కారం**

**హెచ్‌బీఎల్ ఇంజనీరింగ్‌లో కార్మికులకు డైలీ జీతం రూ.85-180 పెంపు**





**మల్కాజిగిరి, ఫిబ్రవరి 5 (నినాదం) :** అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని శామీర్‌పేటలో ఉన్న హెచ్‌బీఎల్ ఇంజనీరింగ్ కంపెనీలో కార్మికులు చేపట్టిన జీతాల పెంపు ధర్నా విజయవంతంగా ముగిసింది. ఎమ్మెల్యేల జోక్యంతో కార్మికుల సమస్యకు సానుకూల పరిష్కారం లభించింది. గత కొన్ని సంవత్సరాలుగా హెచ్‌బీఎల్ ఇంజనీరింగ్ కంపెనీలో సుమారు 1200 మంది కార్మికులు కాంట్రాక్ట్ లేబర్‌గా అతి తక్కువ జీతాలతో పనిచేస్తూ, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా జీవనం కొనసాగించడం కష్టంగా మారిన పరిస్థితుల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలో డైలీ వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ కార్మికులు గత మూడు రోజులుగా కంపెనీ ఎదుట ఐక్యంగా ధర్నా చేపట్టారు. కార్మికుల ఆవేదనను గుర్తించిన ఎమ్మెల్యేలు కార్మికుల తరఫున కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపారు. ఎమ్మెల్యేల చొరవతో హెచ్‌బీఎల్ ఇంజనీరింగ్ కంపెనీ మేనేజర్ శ్రీకాంత్ ద్వారా యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి, ప్రస్తుతం కార్మికులకు అందిస్తున్న డైలీ నగదు వేతనంపై రూ.85–180 పెంపు చేయడానికి అంగీకారం సాధించారు. ఈ నిర్ణయంతో కార్మికుల్లో ఆనందం వెల్లివిరిసింది. తమ సమస్యను పరిష్కరించి న్యాయం చేయించినందుకు ఎమ్మెల్యేలకు కార్మికులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

# ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు సహకరించండి

**నూతన డీసీని సత్కరించిన కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి**



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 5 (నినాదం) :** వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యా నం రాజ్యలక్ష్మి గురువారం మౌలాలి సర్కిల్ కు నూతనంగా నియమితులైన డిప్యూటీ కమిషనర్ గోపాల్ రావు ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాకతీయ నగర్ లోని పార్కు సమస్యలు, టౌన్ ప్లానింగ్, పారిశుధ్య సమస్యల గురించి చర్చించి, తగినంత మంది సిబ్బంది లేక వారు పని నిర్వహణలో లోపం కనిపిస్తుందని, డివిజన్ కు సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టి కి తీసుకెళ్లగా, కమిషనర్ సానుకూలంగా స్పందించి, డివిజన్ అభివృద్ధి కి తనవంతు సహకారం ఉంటుందని తెలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు ఓం ప్రకాష్, సాయి సురేష్, కాకతీయనగర్ కాలనీ అధ్యక్షులు బాల స్వామి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సఫిల్ గూడ చెరువు సుందరీకరణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 5 (నినాదం) :** మల్కాజిగిరి సర్కిల్ సఫిల్ గూడ చెరువు సుందరికరణకు అదనంగా ఇచ్చినటు వంటి మరో 35 లక్షల రూపాయల వ్యయం చేపట్టినటువంటి పనులను గురువారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇప్పటికే బేబీ పాండుకు(నిమర్జనం చేయు స్థలం, కోటిన్నర రిటైనింగ్ వాల్ కు, సీనియర్ సిటిజన్స్ కోసం వేస్తున్న బ్రిడ్జ్ కు50 లక్షలు, బోర్లు, టాయిలెట్లు, వాకింగ్ పేమెంట్ కు హెచ్ఎండిఏ ద్వారా 40 లక్షల రూపాయల నిధులు, తదితర పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. త్వరలో మురికినీటి విశదీకరణ పనులను చేపట్టనున్నారని, గుర్రపుట్టిక్కను ఇప్పటికే అనేకమార్లు తొలగించామని మళ్లీ పేర్కొన్నటువంటి గుర్రపుడెక్కను తొలగించడం మొదలుపెట్టాలని అధికారులకు సూచించారు. గతంలో ఏర్పాటు చేసినటువంటి చిల్డ్రన్స్ పార్క్ లో రబ్బర్ ఫ్లోరింగ్ ని మార్చాలని, నూతన ఫ్లోరింగ్ వేసి ఆట వస్తువుల మరమతులను చేపట్టాలని దానికి కావలసిన ప్రతి పాదనలు పంపాలని అధికారులను కోరడం జరిగిందని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ లక్ష్మణ్, ఏఈ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, నందు, వేణు, మాధవ్, కృష్ణ, పాల్గొన్నారు.

# చెరువులలో గుర్రపుడెక్క తొలగింపు

**ఊపిరి పీల్చుకుంటున్న చెరువుల పరిసరాల వాసులు**



**అల్వాల్, ఫిబ్రవరి5(నినాదం) :** కాలనీలు. బస్తీలు. దోమలు దండ యాత్ర చేస్తున్నాయి. సాయంత్రమైతే. చాలు సైర విహారం చేస్తూ ఆరుబయటి కాదు.ఇంట్లోనూ కూడా జనాలను కుదురుగా క్షణం నిలబడనీయడం లేదు. ఓపెన్ నాళాలు. నీరు నిల్వ ఉండే చోట. పేరుకుపోయిన చెత్త కుప్పలు. కుంటలు. చెరువులు పరిసరాల ప్రాంతాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. దోమల కారణంగా కిటికీలు. తీసి ఉంచలేకపోతున్నామని రాత్రులు కంటి పై కునుకు కరువైందని అల్వాల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు. దోమల వల్ల మలేరియా. డెంగి వంటి విష జరాల బారున పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తూ పలుమార్లు కార్పొరేటర్లకు చెరువుల పరిసరాల కాలనీవాసులు విన్నవించుకు న్నారు. కార్పొరేటర్ పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కరించినందుకు పలు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. గుర్రపు డెక్క తొలగించే ప్రక్రియను అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. 27 లక్షల వ్యయంతో మూడు చెరువులు చినరాయుని చెరువు, కొత్తచెరువు, మోత్కులకుంట లో గల గుర్రపు డెక్క ను తీసేసి దోమలబాధనుండి రక్షించే కార్యక్రమం చేపట్టామని కార్పొరేటర్ తెలిపారు.త్వరత గతిన పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టరకు ఆదేశాలు జారీ చేసామన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ సత్యనారాయణ ,ఏఈ సమీర్, ఎంటమాలజిస్ట్ ఏఈ అనిల్ కాలనీవాసులు డాక్టర్ హరిబాబు, శ్రీనివాసరావు, శ్రీశైలం, లారెన్స్, మహేష్ ,పోచయ్య ,రమేష్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**డివైఎఫ్ఐ (భారత ప్రజాతంత్ర యువజన సంఘం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బర శ్రీనివాస్**





**మల్కాజిగిరి, ఫిబ్రవరి 5 (నినాదం) :** దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మికుల శ్రమను కార్పొరేట్లకు దోచి పెట్టే విధంగా ఉన్నాయని డివైఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బొబ్బర శ్రీనివాస్ విమర్శించారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఫిబ్రవరి 12 వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బర శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం మల్కాజిగిరి సర్కిల్ సంతోషిమానగర్, ఈస్ట్ ఆనంద్ బాగ్, మల్కాజిగిరి ఏరియా లలో ఉన్న కార్మిక అడ్డాల వద్ద డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొబ్బర శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్మికులను కలిసి సమ్మె వివరాలను తెలియజేస్తూ, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులను అనేక ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టాన్ని అమలు చేస్తే కార్మికుల సమ్మె చేసే హక్కు, కనీస వేతనాలు అడిగే హక్కు, ఉద్యోగ భద్రత, అనేక హక్కులు కోల్పోతారని విమర్శించారు. గత 11 ఏళ్లగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తుందన్నారు. 2005లో వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాని సమైక్య ఉద్యమంతో కాపాడుకోవాలన్నారు. అన్ని రంగాల కార్మికులు 12న జరిగే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు గుంటి లక్ష్మణ్, విజయకుమార్, యాదగిరి, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు స్థలాలు కబ్జా చేస్తే... కబ్జా రాయుళ్లు కటకటాల పాలే

**ప్రభుత్వ భూమిని కాపాడిన.... రెవెన్యూ అధికారులు.**

**కాప్రా తాసిల్దార్ బైరెడ్డి రాజేష్**



**జవహర్ నగర్, ఫిబ్రవరి5 (నినాదం):** సర్కారు భూములను కబ్జా చేయాలని చూస్తే... కటకటాల పాలే అవుతారని అమాయక పేదలకు ప్రభుత్వ భూములు ప్లాట్లుగా చేసి అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న కబ్జాదారులపై ప్రత్యేక నజర్ పెట్టామని కాప్రా తాసిల్దార్ బైరెడ్డి రాజేష్ హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధి జవహర్ నగర్ లోని సర్వే నెంబర్ 696లో సుమారు 20 గుంటల భూమి అన్యాక్రాంతం అవుతుందని తెలుసుకొని కాప్రా తాసిల్దార్ రాజేష్ ఆద్వర్యంలో గురువారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సమక్షంలో ఫెన్సింగ్ వేసి కాపాడారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామని కోట్ల రూపాయల విలువైన భూమిని కాపాడి కంచె ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బ్యాలెట్ పేపర్ల ముద్రణ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 05.(నినాదం):** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి, బ్యాలెట్ పేపర్ల ముద్రణను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని ఆదర్శనగర్ లో గల విజయ్ ఆఫ్ సెట్ ప్రింటింగ్ ప్రెస్ లో, మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రక్రియను, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల తో కలిసి పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైనన్ని బ్యాలెట్ పేపర్లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ల ముద్ర ణలో ఎటువంటి లోపాలు తలెత్తకూడదని పేర్కొన్నారు. అనది కార వ్యక్తులను ఎవరిని ముద్రణ కేంద్రంలోకి అనుమతిం చకూడదని చెప్పారు. ముద్రణ ప్రక్రియ మొత్తం పూర్తయ్యేంత వరకు పటిష్ట పోలీసు బందోబస్తు కొనసాగించాలని వివరించా రు. బ్యాలెట్ పేపర్ ముద్రణ విధులు కేటాయించిన సిబ్బంది, ముద్రణ తీరును మొత్తం క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, జెడ్పీ సీఈవో శంకర్, ఉద్యానవన పంటల అధికారి రమణ, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఫర్టిలైజర్ డీలర్ షాపులను పర్యవేక్షించిన మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ



**మునుగోడు, ఫిబ్రవరి 5 (నినాదం):** మునుగోడు మండలంలో, మునుగోడు గ్రామంలో గురువారం ఫెర్టిలైజర్ డీలర్ షాపులను పర్యవేక్షించారు మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బయోస్ అనే పేరిట అమ్మే మందులను కొనేముందు జాగ్రత్తగా చెక్ చేసుకుని తీసుకోగలరని తెలిపారు. లైసెన్సు ఉన్న డీలర్ షాపులలోనే కొనుగోలు చేయగలరని. కొనుగోలు చేసిన బిల్లును, ఉపయోగించిన మందుల పాకెట్లను జాగ్రత్త పరుచుకోవలని సూచించారు. మీకు పంటలకు వేసే మందుల విషయంలో ఎలాంటి సందేహాలున్న వ్యవసాయ శాఖ అధికారులను అడిగి ఉపయోగించుకోవలని తెలిపారు. లైసెన్స్ లేని, బిల్లు ఇవ్వని ప్రదేశాలలో ఎరువులు, పురుగు మందులు, ఆర్గానిక్/ బయోస్ అని చెప్పే వాటిని ఎవరూ కొనుగోలు చేయకూడదని గుర్తు చేశారు. ఆర్గానిక్ లేదా సేంద్రియ వ్యవసాయం అంటే రైతులు స్వంతంగా తమ దగ్గర ఉన్న వనరులతో అంటే వేపాకు, ఇతర ఆకులు, పేడ, పశువులఎరువు, పంటల అవశేషాలు వంటి వాటితో స్వయంగా తయారు చేసుకుని వాడుకోవాలని తెలిపారు. మార్కెట్లో వివిధ రకాల పేర్లతో లభించే బయోస్ అనే వాటిని వాడే ముందు, ఉపయోగించే ముందు జాగ్రత్తగా గమనించుకొని ఉపయోగించుకోవాలని సూచించారు.

# ఘనంగా శివ బాబా 90వ జన్మదిన వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 5 (నినాదం) :** రాబోయే శివరాత్రిని పురస్కరించుకుని ఆర్.కె నగర్, సఫిల్‌గూడ లోని బ్రహ్మకుమారీస్ శాఖలో గురువారం శివ బాబా 90వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజలక్ష్మి పాల్గొని, జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శాంతిని కోల్పోయిన మానవులకు ప్రపంచ శాంతిని, ఆత్మశాంతిని బోధించి, ప్రచారం చేసే బ్రహ్మకుమారీస్ ఒక అద్భుతమైన సంస్థ అన్నారు. సఫిల్‌గూడ శాఖకు చెందిన సిస్టర్ రాజి, మానవాళి శ్రేయస్సు కోసం సేవతో పాటు బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మికతను ఎలా అనుసరించాలో ప్రసంగించారు. బ్రహ్మకుమారీస్ శాంతిని కాపాడటంలో, స్వీయ క్రమశిక్షణలో సహాయపడే ఒక చాలా మంచి సంస్థ అని, ఈ కార్యక్రమములో పాల్గొనడం తన అదృష్టం గా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమములో బికే రామచంద్ర రావు, బాల స్వామి, కృష్ణ, రాజయోగ సాధకులు బ్రహ్మ కుమారీస్ భావజాల అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక పంటల సాగుకు రైతులను అధికారులు ప్రోత్సహించారు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల ప్రతినిధి, ఫిబ్రవరి5 (నినాదం):** ఆధునిక పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చేలా అధికారులు చేయూతను ఇవ్వాలని అన్నారు. పంట మార్పిడి విధానం రైతులకు అలవాటు చేయాలని తెలిపారు. సహజ ఎరువుల వాడకం పెంచేలా కృషి చేయాలని చెప్పారు. అవసరాన్ని బట్టి భూసార పరీక్షలు నిర్వహిస్తూ, మోతాదుకు మించిన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలపై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని వివరించారు. ప్రస్తుత కాలంలో సేంద్రీయ పంట ఉత్పత్తుల డిమాండ్, ప్రాముఖ్యత, లాభాలు, సాగు మెలుకువలు, అధికారులు రైతులకు వివరించి, ప్రోత్సహించాలని సూచించారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ కింద నిర్దేశించిన అన్ని లక్ష్యాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. రైతులందరికీ ప్రభుత్వాలు అందించే ప్రోత్సాహకాలు తప్పనిసరిగా అందించాలని వివరించారు. క్షేత్ర స్థాయిలో మండల వ్యవసాయ అధికారులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలని చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం మరింత పెంచాలని తెలిపారు. ఆయిల్ పామ్ పంటల సాగుతో రైతులు తక్కువ శ్రమ, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చునని, అలాగే ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాల విషయాలు రైతులకు తెలియజెప్పి, ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంచాలని అన్నారు. దీనితో పాటుగా రైతులకు అధిక లాభసాటిగా ఉండే ఉద్యాన పంటలైన పండ్లు, కూరగాయలు, పూల పంటల విస్తారం పెంచే విధంగా అధికారులు చొరవ చూపాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఎడిఏ లు విద్యాసాగర్, శ్రీనివాస రాజు, సుజాత, వీణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# ఆకృతి కన్స్ట్రక్షన్ ప్రభుత్వ భూమి ఆక్రమణపై చర్యలు ఎప్పుడు?

**ఆకుల సతీష్**







**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5 (నినాదం) :** బాచుపల్లి గ్రామం, సర్వేనెంబర్ 454 నందు ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని ఆకృతి కన్స్ట్రక్షన్ రోడ్డుగా చూపించుకొని అనుమతులు పొందడమే కాకుండా, సిమెంట్ తో రోడ్డు చేసుకొని దర్జాగా వాడుకుంటున్నారని ఆకుల సతీష్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా ప్రభుత్వ భూమి అనే బోర్డును తొలగించిన విషయంపై కూడా పలుమార్లు ఫిర్యాదు చేసినా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకుండా సహకరించడంపై మరొకసారి ఎమ్మార్వో కార్యాలయంలో డీటీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలో ఎక్కడైనా ప్రభుత్వ భూమిని తీసుకొని రోడ్డును కబ్జా చేస్తే కూల్చి వేయడం కాకుండా కేసులు నమోదు చేసిన రెవెన్యూ అధికారులకు ఆకృతి కన్స్ట్రక్షన్ బిల్డింగ్ కి రోడ్డు కోసం సర్వే నెంబర్ 454 ప్రభుత్వ భూమిని దాదాపు 400 గజాల ఆక్రమించుకున్న చర్యలు మాత్రం శూన్యమే అని అధికారులు తీరును తప్పు పట్టారు. గత ఎమ్మార్వో పూల్ సింగ్ సహకరించడమే కాకుండా ప్రస్తుత ఎమ్మార్వో కు సహితం ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఆకృతి కన్స్ట్రక్షన్ పై రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, సర్వే నెంబర్ 454లో ప్రభుత్వ భూమి మొత్తానికి ఫెన్సింగ్ వేయాలని, లేనియెడల వచ్చేవారం ఎమ్మార్వో ఆఫీస్ ముందు భారీ ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఇవే కాకుండా సర్వే నెంబర్ 233/23,24,25,26 నిజాంపేట్ లో 12 ఎకరాల ప్రభుత్వ భూమికి పెన్సింగ్ వేసి రక్షించాలని మరియు బాచుపల్లి పెద్ద చెరువు ఎఫ్ టి ఎల్ అనుమతులు లేకుండా2 నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, సర్వేనెంబర్ 274, గ్రీన్ ఎవెన్యూస్ నిజాంపేట్ ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని వెళ్లాలా నిర్మాణం ఎమ్మార్వో కి నిజాంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, సుహాసిని, కవితా రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, పాండు, ఎల్లా స్వామి తదితరులు పాల్గొన్నారు.

